# స్టాన్‌ఫోర్డ్‌లో కేస్‌స్టడీగా హైదరాబాద్ మెట్రో రైల్

## ఇది అరుదైన గౌరవం : ఎన్వీఎస్ రెడ్డి

హైదరాబాద్ సిటీ, మార్చి 10 (ఆంధ్రజ్యోతి): హైదరాబాద్ మెట్రో రైల్ ప్రాజెక్టుకు మరో గౌరవం దక్కింది. ప్రపంచ ప్రఖ్యాత స్టాన్‌ఫోర్డ్ విశ్వవిద్యాలయ మేనేజ్‌మెంట్ ప్రాక్టీషనర్లు, విద్యార్థులకు ఈ ప్రాజెక్టు కేస్ స్టడీగా మారింది. ప్రాజెక్టు విజయగాథను స్టాన్‌ఫోర్డ్ సోషల్ ఇన్నోవేషన్ రివ్యూ (ఎస్ఎస్ఐఆర్) తాజా సంచిక (స్ప్రింగ్-2024)లో ప్రచురించింది. ఇది ఒక భారతీయ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రాజెక్టుకు దక్కిన అరుదైన గౌరవంగా ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ (ఐఎస్‌బీ) అభివర్ణించింది. పబ్లిక్, ప్రైవేట్ పార్ట్నర్‌షిప్ (పీపీపీ) విధానంలో చేపట్టిన మొదటి దశ మెట్రో రైల్ ప్రాజెక్టు విజయవంతంకావడంలో హైదరాబాద్ మెట్రో రైల్ ఎండీ ఎన్వీఎస్ రెడ్డి, ఆయన బృందం అసాధారణ నాయకత్వ ప్రతిభను కనబరిచారని అధ్యయనంలో పేర్కొన్నారు. కాగా, స్టాన్‌ఫోర్డ్ యూనివర్సిటీ హైదరాబాద్ మెట్రో రైల్ ప్రాజెక్టును కేస్‌స్టడీగా తీసుకుని విద్యార్థులకు వివరించడం తమకు లభించిన అరుదైన గౌరవమని ఎన్వీఎస్ రెడ్డి పేర్కొన్నారు.